www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 02-05-2023 సంపుటి : 04 సంచిక : 216 పేజీలు : 4 వెల : రూ 3-00






# నేడు జగన్ ఉత్తరాంధ్ర పర్యటన



విశాఖపట్టణం, మే 1, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించనున్నారు. మే 3వ తేదీన సీఎం జగన్ విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ మిగులు పనులకు శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నం? మధురవాడలో వైజాగ్ ఐటీ టెక్ పార్క్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు భోగాపురం మండలం ఎ.రావివలస గ్రామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.25 గంటలకు జీఎంఆర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు చేరుకుంటారు, ఆ సెంటర్‌ను సందర్శిస్తారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శంకుస్థాపన చేస్తారు. 10.30 గంటలకు భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ మిగులు పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. 10.55 గంటలకు సవరవిల్లి వద్ద ఏర్పాటుచేసిన బహిరంగసభ వేదిక వద్దకు చేరుకుంటారు. సభ అనంతరం 1.20 గంటలకు అక్కడి నుంచి విశాఖ పర్యటనకు సీఎం జగన్ బయలుదేరుతారు. మే 3న మధ్యాహ్నం 1.40 గంటలకు విశాఖ మధురవాడ ఐటీ హిల్స్ నెంబర్ 3 వద్ద గల హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. రోడ్డు మార్గంలో బయలుదేరి ఐటీ హిల్స్ నెంబర్ 4లో గల వేదిక వద్దకు 2 గంటలకు చేరుకుంటారు. 2.30 ? 3.00 సమయంలో వైజాగ్ ఐటీ టెక్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ సందర్శిస్తారు, అనంతరం పారిశ్రామికవేత్తలతో నిర్వహించే కార్యక్రమంలో సీఎం ప్రసంగిస్తారు. తర్వాత 3.50 గంటలకు అక్కడినుంచి బయలుదేరి రుషికొండలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసానికి చేరుకుంటారు. అక్కడ ఇటీవల వివాహం చేసుకున్న ఎంపీ కుమారుడు దంపతులను ఆశీర్వదిస్తారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు మధురవాడ హెలిప్యాడ్ నుంచి బయలుదేరి, 5.20 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. సాయంత్రం 5.30 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి 6.45 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. సుమారు 3,500 కోట్ల రూపాయలతో విశాఖ ఐటీ సెజ్ లోని హిల్ నెంబర్ 4 మీద నిర్మించనున్న వైజాగ్ టెక్ పార్క్ ( అదానీ డేటా సెంటర్) కు సీఎం జగన్ వచ్చే నెల మూడో తేదీన శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించి హిల్ నెంబర్ 3 మీద నిర్మిస్తున్న హెలిప్యాడ్ ను, హిల్ నెంబర్ 4 మీద నిర్మించనున్న డేటా సెంటర్ కు సంబంధించిన ఏర్పాట్లను వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశీల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ కలెక్టర్ మల్లికార్జున, నగర్ పోలీస్ కమిషనర్ తదితరులు శనివారం పరిశీలించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మిస్తామని చెప్పిందని, అన్నమాట ప్రకారమే వచ్చే నెల మూడో తేదీన ముఖ్యమంత్రి జగన్ ఏర్పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా, వెంటనే పనులు మొదలుపెట్టనున్నారని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. అలాగే విశాఖ నగరానికి పేరు తెచ్చే విధంగా వైజాగ్ టెక్ పార్క్( అదానీ డేటా సెంటర్) నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. 134 ఎకరాలలో నిర్మిస్తున్న ఈ టెక్ పార్కు మూడు దశలలో ఏడేళ్లలో పూర్తి చేస్తామని సుబ్బారెడ్డి వివరించారు. ఈ టిక్ పార్క్ ద్వారా సుమారు 39 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని చెప్పారు.

# సీఎం జగన్‌తో యూఏఈ రాయబారి సమావేశం..



తాడేపల్లి: క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిశారు భారత్‌లో యూఏఈ రాయబారి అబ్దుల్ నాసర్ అల్షాలి. ఏపీలో పెట్టుబడులు, అవకాశాలపై చర్చించారు. ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా సిద్దంగా ఉన్నామని అబ్దుల్ నాసర్‌కు సీఎం హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా అనుసరిస్తున్న పారదర్శక విధానాలను యూఏఈ రాయబారికి సీఎం వివరించారు. సుశిక్షితులైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫుడ్ పార్క్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్

## ఏపీలో పెట్టుబడులపై చర్చ

యూనిట్స్, టూరిజం, హాస్పిటాలిటీ, గ్రీన్ హైడ్రోజన్, పోర్ట్‌లు, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్దంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి యూఏఈ రాయబారి తెలిపారు. ఏపీని పెట్టుబడులకు లీడ్ స్టేట్‌గా పరిగణిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పెట్టుబడుల సదస్సులో చర్చించిన అంశాలపై మున్ముందు ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ భేటీలో సీఎం స్పెషల్ సీఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, యూఏఈ రాయబార కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.



# పాదయాత్రకు వెలుతున్న నాకు ఆ ఒక్క బాధ ఉంది.. నా మనసంతా అటువైపే: లోకేష్

## పాదయాత్రపై నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు
## తనను ఆశీర్వదించాలని కోరిన టీడీపీ నేత
## చిన్న బాధ ఉందని.. అయినా అండగా ఉంటా

జనవరి 27 నుంచి 400 రోజుల పాటు 4 వేల కిలో మీటర్లు యువగళం పేరుతో రాష్ట్రంలో పాదయాత్ర కు వెళుతున్నానన్నారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ (ఔజీతీజీ ఒనీనెవబష్ట్ర). ఈ సమయంలో మంగళగిరి ప్రజలకు మాత్రం కొంచెం దూరం అవుతాను అనే బాధ ఉన్నా.. ప్రజలందరినీ కలిసి వారి బాగోగులు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. తాను ఎక్కడ ఉన్నా తన మనసు మంగళగిరిపైనే ఉంటుందని, ఎవరికి ఏ సాయం కావాలన్నా వారికి అందుతుందని భరోసా ఇచ్చారు. తనను ఆశీర్వదించండి.. దీవించండి, వచ్చే ఎన్నికల్లో నన్ను గెలిపించండి, రాష్ట్రం మొత్తం మంగళగిరి వైపు చూసేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఓడిపోయినా నియోజకవర్గాన్ని వదిలిపెట్టలేదని, 13 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని



చెప్పారు. అన్నా క్యాంటీన్లతో ఆకలి తీర్చానని, ఎన్టీఆర్ సంజీవని పేరుతో ప్రజలకు వైద్యం అందిస్తున్నామని, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించామని, యువ కార్యక్రమంలో భాగంగా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని తెలిపారు. కరకట్ట కమల్ హాసన్‌లా నటన రాదు. ఉన్నది ఉన్నట్లు చెపుతాను.. చేస్తానన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మంగళగిరి నియోజకవర్గంలో మూడేళ్లలో 10 వేల ఇళ్లు కట్టి ఇస్తామన్నారు. ఇంటి పట్టాల సమస్య పరిష్కరిస్తానని, అటవీ భూముల్లో ఉన్న వారికి మాత్రం పట్టాలు ఇవ్వడానికి కొంత సమయం పడుతుందన్నారు. మనం జగన్ రెడ్డిలా పరదాలు కట్టుకుని తిరగలేమన్నారు. చంద్రబాబుని సొంత నియోజకవర్గంలో అడుగుపెట్టకుండా అడ్డుకున్నారని, తనపై 13కి పైగా కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల పెన్షన్ లు తీసేసి దాన్ని గొప్పగా చెప్పుకుంటున్న వ్యక్తి జగన్ అని, అందుకే ఈ సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి అని పిలుపునిచ్చారు. దేశానికి అభివృద్ధి, సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నమ్మి తెలుగుదేశం పార్టీని ప్రారంభించారన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు 34 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన మహానాయకుడు ఎన్టీఆర్ తెలుగుజాతి కీర్తి కిరీటం అన్నారు. తెలుగువారిని మద్రాసీలు అనేవారని టీడీపీ ఆవిర్భావం తరువాత తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన ఘనత వహించిన ఎన్టీఆర్ వారసునిగా ఈ రోజు తెలుగుదేశం పార్టీలో భాగస్వామిని కావడం తన అదృష్టమన్నారు.

# మోదీజీ..ప్రజా సమస్యలపై నోరు మెదపండి : రాహుల్ గాంధీ

బెంగళూర్ : కర్నాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఎన్నికల ప్రచారం వేడెక్కింది. నేతల మాటల తూటాలతో ప్రచార పర్వం హోరెత్తుతోంది. కర్నాటక ఎన్నికలు ప్రజలకు సంబంధించినవని, ప్రధాని మోదీకి సంబంధించిన అంశాలతో ఇవి ముడిపడలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల సమస్యలు, అంశాలపై ప్రధాని స్పందించాలని ఆయన కోరారు. కర్నాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తురువెకెరేలో జరిగిన ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. ఈ ఎన్నికలు ఆయన (ప్రధాని మోదీ) గురించి కాదు..కర్నాటక ప్రజల కోసమని, గోవా, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల మధ్య నీటి వాటాల పంపిణీ విషయంలో బీజేపీ పాత్రపై ప్రధాని మోదీ మాట్లాడాలని అన్నారు. ఎన్నికల ప్రచార ర్యాలీల్లో రాష్ట్రంలో ఇతర బీజేపీ నేతల గురించి కూడా ప్రధాని మోదీ మాట్లాడాలని పేర్కొన్నారు. కర్నాటకలో పెచ్చరిల్లిన అవినీతిని పరిష్కరించేందుకు మోదీ ఏం చేశారని రాహుల్ నిలదీశారు. ఇక బీజేపీ అన్ని వర్గాల ప్రజలను మోసగించిందని కాషాయ పార్టీపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ సైతం తీవ్ర విమర్శలు గుప్పించారు. నిరుద్యోగం, పేదరికం వంటి ప్రధాన సమస్యల నుంచి బీజేపీ ప్రజల దృష్టిని మళ్లిస్తోందని ఆరోపించారు. కర్నాటకలోని బెళగావి జిల్లా ఖానాపూర్‌లో ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన ప్రియాంక గాంధీ బీజేపీ తీరును దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం తమను లూటీ చేసిందని



గుర్తెరిగిన ప్రజలు ప్రస్తుతం మార్పు కోరుతున్నారని అన్నారు. బసవరాజ్ బొమ్మై సారధ్యంలోని కర్నాటక ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించి రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపడుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కర్నాటకలో పాలక బీజేపీకి భంగపాటు తప్పదని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేయడంతో కాంగ్రెస్, జేడీఎస్‌లు ప్రచార పర్వంలో దూసుకుపోతున్నాయి. మే 10న కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

# కర్ణాటక ఎన్నికలు.. దక్షిణాది రాష్ట్రాలతో ఈసీ సమీక్ష..!




ఈ నెల 10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం దక్షిణాది రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో సమావేశం నిర్వహించింది. దక్షిణాదికి చెందిన ఆరు రాష్ట్రాల అధికారులు వీడియోకాన్ఫరెన్స్‌లో నిర్వహించారు. వీసీలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి సీఈవో వికాస్ రాజ్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్‌తో పాటు పలుశాఖ అధికారులు హాజరయ్యారు. కర్ణాటకల ఎన్నికలకు సరిహద్దు రాష్ట్రాలు సహకారం అందించాలని కేంద్ర ఎన్నికల సంఘం కోరింది. ఒకే దశలో ఎన్నికలు జరుగుతున్నాయని, ఓటర్లను ప్రభావితం చేసేందుకు మద్యం, డబ్బులు, డ్రగ్స్ సరఫరాను అరికట్టేందుకు చెక్‌పోస్టులు పెంచాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ సూచించారు. కర్ణాటకతో ఉన్న సరిహద్దు జిల్లాలపై నిఘా వేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు తెలంగాణ తరఫున అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎస్ శాంతికుమారి హామీ ఇచ్చారు. పోలీస్, ఎక్సైజ్‌శాఖల ఆధ్వర్యంలో చెక్‌పోస్టులు పెంచనున్నట్లు డీజీపీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఏపీ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, సీఈవో ముఖేష్ కుమార్ మీనా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# రజనీకాంత్, పవన్ కళ్యాణ్‌పై మంత్రి జోగి రమేష్ తీవ్ర వ్యాఖ్యలు

సూపర్ స్టార్ రజనీకాంత్, జనసేనాని పవన్ కళ్యాణ్‌పై మంత్రి జోగి రమేష్ నిప్పులు చెరిగారు. రజనీకాంత్ ఓ దొంగ అని.. పవన్ కళ్యాణ్ కచ్చితంగా అమ్ముడుపోతారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, తమిళ సినీ సూపర్ స్టార్ రజనీకాంత్‌పై రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి జోగి రమేష్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. ఈ మేరకు సోమవారం జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పెళ్లి, తెలుగు దేశం పార్టీ (టీడీపీ)తో కాపురం చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్ అంటూ ఫైరయ్యారు. తాము ఇప్పటి వరకు ఎవరితోనూ పొత్తులు పెట్టుకోలేదని.. వచ్చే ఎన్నికల్లోనూ పొత్తులు పెట్టుకునేది లేదని తేల్చిచెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు గాని, పవన్ కళ్యాణ్‌కి సత్తా ఉంటే 175 నియోజకవర్గాల్లో సింగిల్‌గా పోటీ చేయాలని జోగి రమేష్ సవాల్ విసిరారు. పవన్ కళ్యాణ్ సన్నాసి అయితే జనసేనను టీడీపీలో కలిపేసెయ్యాలి అంటూ హాట్ కామెంట్లు చేశారు. జనసేన పార్టీ కార్యకర్తలు అమాయకులని.. అందుకే పవన్ కళ్యాణ్‌ను ప్రతి సభలో సీఎం.. సీఎం అని అంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ, పవన్ కళ్యాణ్ మాత్రం చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని తహతహలాడుతున్నారని వ్యాఖ్యానించారు. టీడీపీకి పవన్ కళ్యాణ్ కచ్చితంగా అమ్ముడుపోతారని జోగి రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ అందరినీ చంద్రబాబుకు హోల్‌సేల్‌గా అమ్మేస్తారని ఆరోపించారు. కాబట్టి, జనసేన అభిమానులు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాటలో నడవాలని పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

మంగళవారం 02-05-2023

## మే...మండే సూరీడే...

పది రోజుల క్రితం వరకూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు ఇబ్బంది పెట్టాయి. ఉక్కపోతను తట్టుకోలేక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ఒక్కసారిగా కూలర్‌లు, ఏసీల విక్రయాలు పెరిగాయి. ఆ తరవాత ఉన్నట్టుండి వాతావరణం చల్లబడింది అక్కడక్కడా వర్షాలు కురిశాయి. అయితే...సూరీడు మరోసారి మండి పడే అవకాశాలున్నాయని అంటున్నారు ఎఓఆ అధికారులు. మే నెలలో మరోసారి వేడిగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని అంటున్నారు. అంతే కాదు. ఈ కారణంగా మే లో పవర్ కట్స్ కూడా ఉంటాయని వెల్లడించారు. మొత్తం విద్యుత్ నెట్‌వర్క్‌పై ఇది ప్రభావం చూపించే ప్రమాదముందని తెలిపారు. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశాలున్నాయి. సాధారణ ఉష్ణోగ్రతల కన్నా ఎక్కువగా నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. భారత్‌లోనే కాదు. ఆసియాలోని చాలా దేశాల్లో గతేడాది కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలే నమోదవుతున్నాయి. ఈ కారణంగా ప్రపంచవ్యాప్తంగా గోధుమ పంటపై తీవ్ర ప్రభావం పడింది. ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. ఎకానమీ కూడా డల్ అవుతోంది. ఈ ప్రభావం ట్రేడింగ్‌పై పడుతోంది. వాతావరణం మళ్లీ సాధారణానికి వచ్చేంత వరకూ రిస్క్ తీసుకోవద్దని భావిస్తున్నారు కొందరు ట్రేడర్స్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం...థాయ్‌లాండ్, బంగ్లాదేశ్‌లో ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. చైనాలోనూ ఇదే పరిస్థితులున్నాయి. యున్నాన్ ప్రావిన్స్‌లో కరవుతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వచ్చే వర్షాకాలంలో ఎల్ నినో ఏర్పడే ప్రమాముందనీ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక్కడే కాదు. మరి కొన్ని ప్రాంతాల్లోనూ కరవు తప్పదని తేల్చి చెబుతున్నారు. అయితే..భారత్‌లో మాత్రం ఈ సారి వానలు బాగానే కురుస్తాయని వివరిస్తున్నారు. దేశంలో పలు చోట్ల ఇప్పటికే ఉష్ణోగ్రతలు తీవ్రమయ్యాయని, వేడి కారణంగా పలు వ్యాధులు వచ్చే అవకాశముందని కేంద్రం వెల్లడించింది. వాతావరణం ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పడం కష్టమవుతుంది.. తీవ్ర వడగాడ్పులతో పాటు అకాల వర్షాలు కురుస్తుండడం రైతులకు ఇబ్బందిగా మారింది. భూతాపం ప్రభావంతో కొన్నాళ్లుగా వాతావరణంలో అసాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. గడిచిన మూడేళ్ల పాటు పసిఫిక్ మహాసముద్రం లో కొనసాగిన లానినా బలహీనమై ప్రస్తుతం తటస్థంగా ఉంది. ఇది కొద్దిరోజుల్లో ఎల్‌నినో దశకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగా భూమధ్య రేఖకు ఆనుకుని పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఆ ప్రభావం భారత్ పై ఉంటుందని సమాచారం. మరోవైపు బంగాళాఖాతం, అరేబియా సముద్రం లో ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగాయి. దీని కారణంగా ఈ నెల తొలి వారం నుంచి దేశంలో ఎండల తీవ్రత పెరిగింది. అటు బంగాళాఖాతం, అరేబియా సముద్రం నుంచి వచ్చే గాలులు, ఉత్తరాది నుంచి వచ్చే పొడిగాలుల కలయికతో విండ్ డిస్‌కంటిన్యూటీ ఏర్పడింది. దీని కారణంగానే వాతావరణ అనిశ్చితి నెలకొంది. దీంతో గత మూడు రోజుల నుంచి రాష్ట్రంలో ఈదురుగాలులు, పిడుగులు, అక్కడక్కడా వడగళ్లతో వర్షాలు పడుతున్నాయి. క్యుములోనింబస్ మేఘాలు ఆవరిస్తే రెండు, మూడు గంటల వ్యవధిలోనే తీవ్ర విధ్వంసం సంభవిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అటు ఈ వాతావరణ మార్పులు రైతుల పాలిట శాపంగా మారాయి. అకాల వర్షాలతో గత నెలలోనే రూ.కోట్ల పంట నష్టం వాటిల్లిందని అంచనా. మార్చి 1వ తేదీనే ఇందుకు సంబంధించిన సూచనలు చేసింది. ఈ తరహా వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించింది. నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ లో భాగంగా అన్ని రాష్ట్రాలు, జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పేరిట ఈ లేఖలు పంపింది. పట్టణాలు, జిల్లాల్లోని ఆరోగ్య విభాగాలు ఉష్ణోగ్రతల కారణంగా వచ్చే వ్యాధులను కనిపెట్టుకుంటూ ఉండాలని చెప్పింది. మరోసారి అందుకు తగినట్టుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపింది. మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ వర్కర్లు సిద్ధంగా ఉండాలని వెల్లడించింది. ఫ్లూయిడ్స్, ఐస్‌ప్యాక్‌లు, రాఖీలు రెడీగా ఉంచుకోవాలని సూచించింది. తాగునీరు కూడా సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని పేర్కొంది. వేసవిలో ఎక్కువ శాతం మంది ఫుడ్ పాయిజనింగ్ బారిన పడుతుంటారు. దానికి కారణం వాతావరణంలో వేడి పెరగడం వల్ల ఆహారం త్వరగా పాడైపోతుంది. నిల్వ ఉండదు. ఆ విషయం తెలియని చాలా మంది నిల్వ ఉన్న ఆహారాన్ని తిని ఫుడ్ పాయిజనింగ్ బారిన పడుతుంటారు. అందుకే వేసవిలో నిల్వ ఆహారాన్ని తినేముందు ఓసారి పాడైందో లేదో చెక్ చేసుకుని తినండి. కాస్త వాసన వచ్చినా దాన్ని తినకపోవడమే మంచిది.

# టీచర్ పోస్టులపై తలో లెక్క...

విజయవాడ, మే 1, ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ పోస్టులు భారీ సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని, వీటికి ప్రాధాన్యమిచ్చి భర్తీ చేయాలని కేంద్ర ప్రాజెక్టు ఆమోదిత మండలి (పీఏబీ-ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డ్) వెల్లడించింది. కేంద్ర విద్యాశాఖకు రాష్ట్రం నుంచి అందిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాల ప్రకారం 45,355 ఖాళీలు ఉన్నట్లు వెల్లడించింది. గత పీఏబీలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించినా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దీన్ని కొట్టిపారేశారు. అవి కరోనా సమయంలో ఖాళీలని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని చెప్పారు. ఇప్పుడు కేంద్రం మళ్లీ అదే సంఖ్యను వెల్లడించింది. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఒకపక్క డీఎస్సీ నిర్వహిస్తామంటూ ప్రకటనలు చేస్తుండగా.. విద్యాశాఖ మాత్రం 717 ఎస్జీటీ ఖాళీలే ఉన్నాయంటూ కేంద్రానికి వెల్లడించడం గమనార్హం. సమగ్ర శిక్ష అభియాన్ వార్షిక ప్రణాళిక, బడ్జెట్ 2023-24కు కేంద్రం ఆమోదం తెలిపింది. మార్చి 22న జరిగిన రాష్ట్ర పీఏబీ సమావేశంలో చేసిన తీర్మానాలను శనివారం విడుదల చేసింది. రాష్ట్రంలో 85.5% సెకండరీ పాఠశాలల్లోనే ప్రధాన సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉన్నారని, 57 మంది విద్యార్థులకు ఒక గణిత ఉపాధ్యాయుడు, 67 మందికి ఒక సామాన్యశాస్త్రం, 72 మందికి ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు చొప్పున ఉన్నారని పేర్కొంది. సెకండరీ స్థాయిలో అన్ని పాఠశాలల్లో అవసరమైన సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరం ఉందని వెల్లడించింది. 2023-24కు మొత్తం రూ.3,843 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. ఇందులో గతేడాది ఇచ్చిన రూ.992 కోట్లను కలిపి చూపింది. ఏకోపాధ్యాయ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సంఖ్యపెరిగిందని పీఏబీ పేర్కొంది. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిలో వ్యత్యాసం ఎక్కువగా ఉందని, దీన్ని పరిష్కరించేందుకు హేతుబద్ధీకరణ చేయాలని సూచించింది. పాఠ్యాంశాల రూపకల్పన, అకడమిక్ కార్యక్రమాలను పర్యవేక్షించే రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ)లోనూ ఖాళీలు ఉన్నాయి. 45 అకడమిక్ పోస్టులు మంజూరైతే ప్రస్తుతం 25 మందే ఉన్నారు. జిల్లా విద్య, శిక్షణ సంస్థ (డైట్)ల్లో 325 మంది పని చేయాల్సి ఉండగా.. 262మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఉమ్మడిసర్వీసు నిబంధనల కేసు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నందున భర్తీ చేయలేకపోతున్నట్లు పేర్కొంది. ఒక్క విద్యార్థీ చేరని ప్రాథమిక పాఠశాలల సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా పెరిగింది. 2020-21లో 35 పాఠశాలల్లో సున్నా ప్రవేశాలు ఉండగా.. 2022-23కు వచ్చేసరికి ఇది 40 పాఠశాలలకు పెరిగింది. 2021-22లో 3,670 బడుల్లో 15 మంది లోపు, 12,851 బడుల్లో 30 కంటే తక్కువ మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఆరో తరగతిలో బడి మానేసే విద్యార్థుల సంఖ్య పెరిగింది. 2020-21 నుంచి 2021-22 వరకు చూస్తే 9, 10, 11 తరగతుల్లో ఆ సంఖ్య భారీగా పెరిగింది. దీన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పీఏబీ సూచించింది. యూడైస్ ప్లస్ ప్రకారం ప్రాథమిక నుంచి మాధ్యమిక విద్యకు వెళ్లే విద్యార్థుల సంఖ్య పశ్చిమగోదావరి, కడప, అనంతపురం, కర్నూలు, ప్రకాశం, కృష్ణా జిల్లాల్లో తక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ప్రాథమిక నుంచి మాధ్యమిక విద్యకు వెళ్లకుండా మానేస్తున్నవారు 2లక్షల మంది ఉన్నారని నివేదిక వెల్లడించింది. ప్రభుత్వం మాత్రం పదో తరగతి తర్వాత విద్యార్థులు పాలిటెక్నిక్, సర్టిఫికెట్ కోర్సులకు వెళ్తున్నారని సమాధానమిచ్చింది.

# సెలవుల్లేవ్... టీచర్లకు విద్యాశాఖ ఆదేశాలు

విజయవాడ, మే 1, ఏపీలో వేసవి సెలవుల్లోనూ ప్రభుత్వ టీచర్లకు పనులు అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో 3, 4, 5 తరగతులకు వర్క్‌షీట్లు అందించడం, 'మేము చదవడాన్ని ఇష్టపడతాం', జగనన్న విద్యా కానుక కిట్ల సరఫరా, పీఎం శ్రీ పాఠశాలల కాస్టింగ్ షీట్ రూపకల్పన, 'నాడు-నేడు' పనులు, పిల్లలు గ్రంథాలయాలకు వెళ్లేలా చూడడం, విద్యార్థుల ప్రవేశాల నిర్వహణలాంటి పనులను అప్పగించింది. సెలవులు విద్యార్థులకేగాని ఉపాధ్యాయులకు కాదంటూ కొందరు అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేయడంపై ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో మే 1నుంచి పాఠశాలలకు ఇచ్చే సెలవుల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల విధులపై ఉన్నతాధికారులు ఆదేశాలనిచ్చారు. ఉపాధ్యాయులు బడికి రావాలా? వద్దా? అనే దానిపై స్పష్టత ఇవ్వకుండానే అనేక పనులు అప్పగించారు. దీనిపై ఉపాధ్యాయుల్లో గందరగోళం నెలకొంది. 'నాడు-నేడు' పనులు, పదో తరగతి ఫలితాల తర్వాత టీసీల జారీ, ఇతరత్రా కార్యకలాపాల కోసం ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు బడులకు రావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు సెలవు పెడితే ఆ సమయంలో మరో ఉపాధ్యాయుడిని నియమించాలని ఆదేశించారు. వేసవి సెలవుల్లో ప్రతి పాఠశాలలో 23 రకాల కార్యకలాపాలను నిర్వర్తించాల్సి ఉంటుంది. 3,4,5 తరగతులకు వర్క్‌షీట్లను ఇవ్వాలని ఆదేశించిన అధికారులు ముద్రించిన వాటిని మాత్రం సమకూర్చలేదు. వాటిని జిరాక్స్ తీసేందుకు ఉపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 'మేము చదవడాన్ని ఇష్టపడతాం' కార్యక్రమాన్ని మే 1 నుంచి జూన్ 10 వరకు నిర్వహించాలి. పాఠశాలలోని విద్యార్థులను బృందాలుగా విభజించి ఉపాధ్యాయులు దత్తత తీసుకోవాలి. వాట్సప్ గ్రూపు ఏర్పాటుచేసి రోజువారీగా కథలను అందులో పోస్టు చేయాలి. ఆ కథలు చదివాక విద్యార్థుల అభిప్రాయాలను సేకరించాలి. విద్యార్థుల చదివే సామర్థ్యం ఆధారంగా పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలను ఒక్కొక్కరికి 5 నుంచి 10 ఇవ్వాలి. ఇచ్చిన పుస్తకాలను విద్యార్థి చదివేస్తే స్నేహితుల వద్దనున్న పుస్తకాలతో మార్చుకునేలా చూడాలి. అంతేకాకుండా గ్రామాల్లోని ప్రజా గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను తెచ్చుకునేలా పిల్లలకు అవగాహన కల్పించాలి. ఈ పనులను రికార్డు చేయాలి. అధికారులు ఎప్పుడైనా పరిశీలిస్తే చూపించాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవేశాలపైనా దృష్టి పెట్టాల్సి ఉంటుంది. 5వ తరగతి పూర్తయినవారు ప్రభుత్వ బడుల్లో ఆరో తరగతిలో ప్రవేశించేలా చూడాలి. కింది తరగతుల్లోనూ విద్యార్థుల ప్రవేశాలపై దృష్టి పెట్టాలి. పిల్లలకు నైతిక విలువలు నేర్పించాలి. పిల్లవాడి బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలి. వారే తల్లిదండ్రుల్లా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు సైతం వేసవి సెలవుల్లో తామేం చేశామో నోట్‌బుక్‌లో రాసి తరగతి ఉపాధ్యాయుడికి ఇవ్వాలి. దీన్ని కచ్చితంగా అమలు చేయాలి. జగనన్న విద్యాకానుక కిట్లను వారు తీసుకెళ్లాలి.

# పరకామణిలో ఇంటి దొంగలు

తిరుమల, మే 1,తిరుమలలోని నూతన నోట్ల పరకామణి మండపంలో ఓ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించాడని తిరుమల తిరుపతి దేవస్థానం ఓ ప్రకటనలో తెలిపింది. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ కెమెరాల నిఘా ఏర్పాటు ఉన్నా కూడా అతను చోరీకి పాల్పడడంతో అధికారులు విస్తుపోయారు. సీసీటీవీ కెమెరాల ద్వారా విజిలెన్స్ అధికారులు నిందితుడిని ఇట్టే గుర్తించారని ప్రకటనలో పేర్కొన్నారు. నోట్ల లెక్కింపు సమయంలో కొన్ని విదేశీ నోట్లను మల ద్వారం వద్ద ఉంచుకుని బయటకు వెళుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగిని సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించారు. విజిలెన్స్ అధికారులు అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో నోట్లను గుర్తించి వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. నూతన పరకామణి మండపంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చెయ్యడం, అడుగడుగునా సీసీటీవీ కెమెరాల నిఘా ఉంచడంతో ప్రతి ఒక్కరి కదలికపై సూక్ష్మ స్థాయిలో నిఘా ఉంచుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినా వెంటనే గుర్తించే వెసులుబాటు ఉండేది కాదు. నూతన పరకామణి మండపంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. దీంతో స్వామి సేవ కోసం వచ్చి, చోరీకి పాల్పడుతున్న వారిని వెంటనే గుర్తించగలుగుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతుందని భద్రత అధికారులు స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి ఆలయానికి సమీపంలో నిర్మించిన నూతన పరకామణి భవనాన్ని గత ఫిబ్రవరిలో టిటిడి ఈవో ఏవీ.ధర్మారెడ్డి ప్రారంభించారు. ముందుగా ఉదయం 9 గంటల నుండి నూతన పరకామణి భవనంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, గోమాత ప్రవేశం, గోపూజ, సుదర్శన హోమం వంటి కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీవారి ఆలయం నుండి తీసుకుని వచ్చిన హుండీ కానుకలను వేరు చేయడం, లెక్కించడం ప్రక్రియను ప్రారంభించారు. బెంగళూరుకు చెందిన దాత మురళీకృష్ణ అందించిన రూ.23 కోట్ల విరాళంతో అధునాతన సౌకర్యాలతో కూడిన నూతన పరకామణి భవనాన్ని టీటీడీ నిర్మించింది. గత ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సెప్టెంబరు 28న ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ నూతన పరకామణి భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఈ భవనంలో అభివృద్ధి పనులను టిటిడి చేపట్టింది. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన భక్తుడు స్వామి వారికి సమర్పించే కానుకల లెక్కింపు స్వయంగా వీక్షించే విధంగా భవనంకు నలువైపులా అద్దాలు ఏర్పాటు చేసిందిటిటిడి. ఈ సందర్భంగా టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.తిరుమలలో అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన పరకామణి భవనంను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ నూతన పరకామణి భవనంలో అన్ని సిబ్బందికి అవసరం అయ్యే అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని, అయితే 12 హుండీలను శ్రీవారి ఆలయం నుండినూతనపరకామణికితరలించి,లెక్కింపుప్రక్రియను ప్రారంభించామన్నారు. అయితే ముందస్తుగా హుండీ కానుకలను పరకామణికి తరలించేందుకు ట్రయల్ రన్ చేశామని, నేడు అది సక్సెస్ ఫుల్ అయిందని అన్నారు. రేపటి నుండి హుండీ కానుకలను నూతన పరకామణి భవనంలో లెక్కించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. శ్రీవారి ఆలయంలో ఉన్న ప్రస్తుత పరకామణిలో భక్తులు కూర్చుని ధ్యానం చేసుకోడానికి స్థలం కేటాయించారు

## ఎవరైనా జీ..హుజూర్ అనాల్సిందేనా

విశాఖపట్టణం, మే 1,ఈ దఫా ఎన్నికల్లో ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకోవాలి.. ఏ పార్టీ గెలవాలనే దానిపై కేంద్రంలోని బీజేపీ నేతలు చక్రం తిప్పుతున్నారు. రాష్ట్రంలో బీజేపీ పేరెత్తితేనే జనం భగ్గుమంటున్నారు. పెట్రోలు, డీజిల్?, వంట గ్యాస్? ధరల పెంపుపై మండిపడుతున్నారు. నిత్యావసరాలపై జీఎస్టీ భారం మోపడంతో భరించలేకపోతున్నారు. అర్బన్? సంస్కరణల్లో భాగంగా ఆస్తి, ఇంటి పన్నుల పెంపును నిరసిస్తున్నారు. చివరకు తాగు నీటికీ మీటర్లు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ స్టీల్? అమ్మకంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఉడికిపోతున్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా కొర్రీలు వేయడాన్ని తట్టుకోలేకపోతున్నారు. విభజన హామీలు ఒక్కటీ నెరవేర్చని బీజేపీ... రాష్ట్రంలోని ప్రధాన పార్టీలను సర్కస్? ఫీట్లు చేయించడాన్ని తీవ్రంగా గర్హిస్తున్నారు. అధికార వైసీపీ బీజేపీకి అనుకూలం కాదన్నట్లు రాష్ట్ర బీజేపీ నేతలు విమర్శలు చేస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు ఇచ్చే కార్యక్రమాన్ని బీజేపీ నేతలు భుజానికెత్తుకున్నారు. బీజేపీ, వైసీపీ ఒకటి కాదనే సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు వైసీపీ కూడా కేంద్రం ధరలు పెంచితే తమకేం సంబంధం అన్నట్లు చెబుతోంది. ఎక్కడైనా ధరలపై ప్రజలు నిలదీస్తే పెట్రోలు, డీజిల్?, గ్యాస్?, జీఎస్టీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండవు కదా అంటూ తెలివిగా సమాధానం ఇస్తోంది. మరోవైపు కేంద్ర సర్కారు నిర్ణయాలకు వైసీపీ వత్తాసు పలుకుతూనే ఉంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సైతం కేంద్రం నిర్ణయాలను అమలు చేయడానికి వెనకాడుతున్నా ఇక్కడ మాత్రం వైసీపీ సర్కారు జీ హుజూర్? అంటోంది. రాజ్యసభలో కేంద్రం ప్రవేశ పెట్టే ప్రతి బిల్లుకూ వైసీపీ, టీడీపీ ఎంపీలు బేషరతుగా మద్దతు ఇస్తున్నారు. రాష్ట్రంలోని విద్యుత్? ప్రాజెక్టులు, పోర్టులను అదానీకి కట్టబెట్టడం వెనుక కేంద్ర పెద్దల హస్తం ఉందన్న సంగతి జగమెరిగిన సత్యం. జెన్?కో థర్మల్? విద్యుత్? ప్లాంట్లకు అవసరమైన బొగ్గును విదేశాల్లో అదానీకి చెందిన కోల్? మైన్స్? నుంచి అధిక ధరలకు కొనడం వెనుకా కేంద్ర సర్కారు ఆదేశాలున్నాయి. కేంద్రం నిర్ణయాల మేరకే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తున్నారు. ప్రజల నెత్తిన స్మార్టు మీటర్ల భారం మోపుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన విద్యుత్? సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం తు.చ. తప్పకుండా అమలు చేస్తోంది. దీంతో వైసీపీ, బీజేపీ బంధం గురించి ప్రజలకు తెలిసిపోయింది. తెలంగాణలో గెలిస్తే ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేస్తామని అమిత్? షా ప్రకటించారు. కర్నాటకలో ముస్లిం రిజర్వేషన్లను కొనసాగిస్తామని చెబుతున్నారు. ఇలా రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్న బీజేపీతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు అంటకాగడాన్ని ముస్లింలు తట్టుకోలేకపోతున్నారు. ముస్లింల జోలికొస్తే పోరాడతానన్న జనసేనాని మౌనం వహించడంపై ఆందోళన చెందుతున్నారు. చివరకు టీడీపీ కూడా బీజేపీకి సాగిలపడడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కేంద్ర సర్కారు విధానాలు, బీజేపీ పోకడలపై క్షేత్ర స్థాయిలో ప్రజలు నిలదీస్తే ఏం చెప్పాలో అర్థం కావడం లేదని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. ప్రధాన మూడు పార్టీలు బీజేపీ ఉపాంగాలుగా మారిపోవడాన్ని కాంగ్రెస్?, వామపక్షాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్?కే విజయావకాశాలున్నట్లు తెలుస్తోంది. అక్కడ గెలిస్తే ఇక్కడ కాంగ్రెస్?తో వామపక్షాల కూటమి ఏర్పడే అవకాశాలున్నాయి. తెలంగాణలో బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్?ఎస్?తో వామపక్షాలకు పొత్తు కుదిరితే ఇక్కడ కూడా కలుపుకుపోయే చాన్స్? ఉంది. రాష్ట్రంలో బీజేపీ గూటి కిందకు చేరిన మూడు ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా కాంగ్రెస్?, వామపక్షాలు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## యువగళంలో జనసేన జెండాలు

కర్నూలు, మే 1, ఏపీలో కొత్త రాజకీయ పొత్తు పొడుస్తోందా..లేదంటే ఇప్పటికే రహస్య పొత్తు కుదిరిందా..ఎందుకంటే..టీడీపీ.. జనసేన వ్యవహారాన్ని చూస్తుంటే ఏపీ ఓటర్లకు ఏదీ అర్థం కావడం లేదు..పొత్తుల గురించి మాట్లాడనేలేదని జనసేనాని చెబుతారు. టీడీపీ అధినేత ఏదీ స్పష్టంగా చెప్పరు. ఎవరేమనుకుంటే అదే నిజం అన్నట్లుగా ఓ పీలర్ వదులుతారు.. కానీ లోకేష్ పాదయాత్రలో మాత్రం.. జనసేన జెండాలు ఎగురుతున్నాయి. ఇది దేనికి సంకేతం..పొత్తు పొడిచినట్లా..రహస్య ఒప్పందం కుదిరినట్లా.. ఇంతకీ చంద్రబాబు, పవన్ భేటీలో దేని గురించి మాట్లాడారన్నది ఇప్పటికే ఎవరి అర్థంకాని విషయమే..ఏపీ రాజకీయం రంజుగా మారుతోంది. ముఖ్యంగా ప్రతిపక్షాల పొత్తుల ఎత్తుల కత్తులు పదునెక్కుతున్నాయి. చంద్రబాబు పవన్ భేటీలో దేని గురించి మాట్లాడినా..పబ్లిక్ మాత్రం పొత్తు పొడిచిందనే అనుకుంటున్నారు. అటు బీజేపీతో పొత్తు పెట్టుకున్న పవన్.. బాబుతో కూడా మిత్రలాభం కోరుకుంటున్నారు. ఈ పరిణామం ఎలాంటి ఫలితాలనిస్తుందో కానీ..పవన్ మాత్రం చంద్రబాబును వదలడం లేదు. బాబు కూడా పవన్‌ను కోరుకుంటున్నారుఇద్దరి సమావేశం ఎన్నో అర్థాలకు దారి తీసింది. అయితే పవన్ మాత్రం పొత్తు విషయంపై క్లారిటీ ఇవ్వరు.. చంద్రబాబు చెప్పను గాక చెప్పరు. అంతా సస్పెన్స్.. కానీ ఏదో జరిగిపోయినట్లు ఓ పీలర్ జనాల్లోకి వదులుతారు. ఇందుకు నిదర్శనమే..లోకేష్ పాదయాత్రలో జనసేన జెండాల రెపరెపలు..కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరుగుతున్న లోకేష్ పాదయాత్రలో జనసేన జెండాలు మెరిశాయి. జనసేన కార్యకర్తలు యువగళం పాదయాత్రలో పాల్గొని హంగామా చేశారు. దీన్ని బట్టి..టీడీపీ జనసేన మధ్య పొత్తు కుదిరిందనుకోవాలా..లేదంటే ఏదో స్నేహం కోసం జనసేనాని..తన కార్యకర్తలను యువగళంలో జనసేన గళం వినిపించమని పంపించారా.. ఎలా అర్థం చేసుకోవాలి జనసేనాధిపతి..మరోవైపు, పొత్తుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగానే చంద్రబాబు- పవన్ సమావేశం జరిగిందని చెబుతున్నారు జనసేనలో నెంబర్ 2 లీడర్ నాదెండ్ల మనోహర్..ఇదొక్కటే కాదు..భవిష్యత్‌లో మరిన్ని సమావేశాలు ఉంటాయని స్పష్టం చేశారు.

# ఇక... పెళ్లిళ్లే... పెళ్లిళ్లు...

రాజమండ్రి, మే 1, దాదాపు నెల రోజులుగా కనిపించని కళ్యాణ వేడుకలు మళ్లీ కాంతులీననున్నాయి. నెల రోజులుగా మూఢం కారణంగా నిలియిపోయిన పెళ్లి వేడుకలు మూఢం పోయి వైశాఖ శుద్ధదశమి రానుండడంతో పెళ్లి బాజాలు మోగనున్నాయి. మూఢం ముగియడంతో ఇప్పటికే శుభముహూర్తాలు ఫిక్స్ చేసుకున్న పెళ్లింటివారు అన్ని ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు. ఎక్కడ చూసినా దాదాపు కళ్యాణ మండపాలు బుక్ అయిపోయాయి. మే ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు వరుస బలమైన మహూర్తాలు ఉండడంతో చాలా మంది వివాహాలు, గృహప్రవేశాలు, శంఖుస్థాపనలకు ముహూర్తాలు ఫిక్స్ చేసుకున్నారు. ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు వరుస ముహూర్తాలు ఉండడంతో పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, నూతన వ్యాపార ప్రారంభోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసుకోగా పెళ్లిళ్లకు కళ్యాణ మండపాలు దొరకని పరిస్థితి ఏర్పడింది. మరోపక్క కేటరింగ్‌లు, షామియానాలు, ఇతర ఏర్పాట్లు విషయంలో కూడా చాలా మంది ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందంటున్నారు. అయితే ఈనెల 16, 17, 18, 19 తేదీల్లో మాత్రం ముహూర్తాలు లేవని పండితులు చెబుతున్నారు.



ఈకారణంతో ప్రస్తుతం కళ్యాణ మండపాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.. మే మాసం అంతా వరుస మంచి ముహూర్తాలు ఉండగా జూన్ నెలలో మాత్రం శుభకార్యాలకు బ్రేక్ పడనుందని చెబుతున్నారు పండితులు. జూన్ 18వరకు అనువైన ముహూర్తాలు బాగానే ఉన్నాయని, అయితే జూన్ నెల 19 నుంచి ఆషాడ మాసం ఎంటర్ అవ్వడంతో మళ్లీ శుభకార్యాలకు బ్రేక్ పడనుంది. ఆషాడమాసం జూలై 18 వరకు కొనసాగడంతోపాటు ఆతరువాత శ్రావణ మాసం, జూలై 19 నుంచి ఆగస్టు 17 వరకు అధికశ్రావణ మాసం కొనసాగనుంది. ఈరెండు నెలల వ్యవధిలో శుభముహూర్తాలు లేకపోగా ముఖ్యంగా పెళ్లిళ్లకు బ్రేక్ పడనుంది. అయితే కొన్ని శుభకార్యక్రమాలకు మాత్రం వెసులు బాటు ఉంటుందని చెబుతున్నారు. ఇదివరకు పెళ్లిళ్లు అంటే కేవలం బ్యాండ్ మేళాలు, భాజాభజంత్రీలు, పూలమండపాలు, వీడియో షూటింగ్‌లు ఇటువంటివి చాలా కామన్.. అయితే ఇప్పుడు పూర్తిగా ట్రెండ్ మారింది. వివాహ ముహూర్తానికి ముందే సంగీత్ కార్యక్రమాలు నిర్వహించడం, ప్రీ వెడ్డింగ్ షూట్‌ల కోసం ఇతర ప్రాంతాలకు ఫొటోగ్రాఫర్లతో వధూవరులు వెళ్లడం, సినీ సంగీత విభావరులు ఇలా సరికొత్త ట్రెండ్‌ను ఫాలో అవుతన్నారు చాలామంది.

# వైసీపీ... ఎందుకంత ఉలుకు...

విజయవాడ, మే 1, సూపర్ స్టార్ రజనీకాంత్ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు హాజరయ్యారు. చంద్రబాబు తనకు 30 ఏళ్లుగా స్నేహితుడని చెప్పారు. అదే సమయంలో చంద్రబాబు విజన్‌ను పొగిడారు. 2024 సీఎం అయితే ఏపీ నెంబర్ వన్ అవుతుందని చెప్పారు. రజనీకాంత్ ఎక్కడా వివాదాస్పద అంశాల జోలికి వెళ్లలేదు. ముఖ్యంగా ఏపీ రాజకీయాల జోలికి అసలు రాలేదు. అధికార పార్టీ విధానాలపై కానీ .. ఏపీలో ఉన్న రాజకీయాలపై కానీ స్పందించారు. తన మిత్రుడ్ని పొగిడారు. దానికే వైఎస్ఆర్‌సీపీ నేతలు విరుచుకుపడ్డారు. వైఎస్ఆర్‌సీపీ ఎందుకు రజనీకాంత్ విషయంలో దూకుడుగా ఉంది. తమను విమర్శించకపోయినా ప్రత్యర్థిని పొగడటాన్ని కూడా సహించలేకపోతున్నారా? రజనీ కాంత్‌నే వదల్లేదు.. ఇంకెవరు చంద్రబాబును టీడీపీని పొగిడినా అదే ఎదురుదాడి ఖాయమని సంకేతాలు పంపాలనుకున్నారా?సహజంగా రాజకీయాల్లో కనిపించని ఓ కట్టు బాటు ఉంటుంది. అదేమిటంటే ఎవరైనా తమను విమర్శిస్తేనే తిరిగి విమర్శించాలని అనుకుంటారు. ముఖ్యంగా రాజకీయాలకు సంబంధంలేనివారు. సెలబ్రిటీలు అయినా మరొకరు అయినా తమకు ఉన్న వ్యక్తిగత అనుబంధాల రీత్యా.. ఏదైనా పార్టీని సపోర్ట్ చేస్తే.. ఇతర రాజకీయ పార్టీలు పట్టించుకోవు. కానీ వారు తమ మిత్రుల్ని పొగుడుకోకుండా. తమను విమర్శిస్తే మాత్రం ఎదురుదాడి చేస్తాయి . తమ ప్రత్యర్థిని పొగిడేసి వెళ్లిపోతే పట్టించుకోవరు. కానీ రజనీకాంత్ విషయంలో వైఎస్ఆర్‌సీపీ ఇలాంటివి ఏమీ పట్టించుకోలేదు. ఎన్టీఆర్ శతజయంతి కోసం వచ్చిన



రజనీకాంత్.. ఏపీలో పరిస్థితులపై ఒక్క మాట మాట్లాడలేదు. ఒక్క విమర్శ కూడా చేయలేదు. రజనీకాంత్ వైఎస్ఆర్‌సీ పీసర్కార్ ను ఒక్క మాట అనలేదు. కానీ వైఎస్ఆర్‌సీపీ నేతలు మాత్రం రజనీకాంత్‌ను అన్నీ మాటలన్నారు. చివరికి రజనీ ఆరోగ్యపరమైన అంశాలను కూడా ఎగతాళి చేశారు. వ్యక్తిగతంగా తిట్టి పోశారు. రజనీకాంత్ సూపర్ స్టార్. కొన్ని కోట్ల మందికి ఆరాధ్యుడు. ఆయన చంద్రబాబును పొగడటమే తప్పన్నట్లుగా వైఎస్ఆర్‌సీపీ నేతలు విరుచుకుపడిన వైనం అందర్నీ ఆశ్చర్య పరిచింది. తమిళనాడులోనూ ఈ అంశం వైరల్ అవుతోంది. అసలు రజనీ ఏమీ అనకుండా.. ఎందుకు ఆయనపై ఇంతలా వ్యక్తిగత దాడి చేస్తున్నారన్నది సోషల్ మీడియాలోనూ చర్చనీయాంశమయింది. ఏపీలో విచిత్రమైన రాజకీయాలు ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తూ ఉంటారు. రజనీకాంత్ విషయంలోనూ అదే జరుగుతోందని అంటున్నారు. తెలుగుదేశం పార్టీని..చంద్రబాబును రాజకీయాలకు సంబంధం లేని రజనీకాంత్ పొగిడితే.. వైసీపీ అంతటి సూపర్ స్టార్ ను సహించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం వెనుక పక్కా వ్యూహం ఉంటుందంటున్నారు. ప్రస్తుతం ఏపీలో ఎన్నికల వేడి పెరుగుతోంది. రాజకీయాలకు సంబంధం లేని.. చంద్రబాబును అభిమానించే అనేక మంది... ఆయనను పొగడటానికి .. ఆయన విజన్ ను అభినందించే అవకాశం ఉంది. సమాజంలో ఎంతో మం?ది ప్రముఖులు చంద్రబాబును అభిమానిస్తారని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. అలాంటి వారంతా చంద్రబాబుకు మద్దతుగా మాట్లాడుతారని.. అలా మాట్లాడితే సహించబోమని.. వ్యక్తిగత విమర్శలతో ఎదురుదాడి చేస్తామన్న సంకేతాలను రజనీకాంత్ పై విరుచుకుపడటంమ ద్వారా పంపారని భావిస్తున్నారు. రజనీకాంత్ సూపర్ స్టార్.. అయినా ఆయనను వదల్లేదని ఇంకెవర్నయినా ఎందుకు వదులుతామన్నసంకేతాలు అందులో ఉన్నాయంటున్నారు. రాజకీయంగా విమర్శిస్తే ఎదురుదాడి చేయడం సహజం కానీ... ప్రత్యర్థిని పొగిడినా సహించలేని అధికార పక్షం వ్యక్తిగత విమర్శలకు దిగడం.. వ్యక్తిత్వ హననం చేయడం ఖచ్చితంగా సైకో రాజకీయమని టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు విమర్శిస్తున్నారు. ప్రతిపక్షాల ఉనికినే సహించలేకపోతున్నారని.. వారని పొగిడినా భరించలేనంత మానసిక స్థితికి వెళ్లిపోయారని అంటున్నారు. ఏమైనప్పటికీ ఇప్పుడు ఎవరైనా ఏపీకి వచ్చి చంద్రబాబును పొగడాలంటే ఒకరిటికి రెండు సార్లు ఆలోచించుకవాల్సిందే. ఎందుకంటే... అలా పొగిడి వెళ్లిపోయిన తర్వాత వారిపై ఎలాంటి ఎదురుదాడి జరుగుతుందో రజనీకాంత్ విషయంలో స్పష్టమయిందన్న అభిప్రాయం రాజకీవర్గాల్లో వినిపిస్తోంది.

## పాలేరు పార్టీ కార్యాలయంలో మే డే వేడుకలు

పాలేరు పాలేరు లోనే వైఎస్సార్ టీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం మే డే వేడుకలు జరిగాయి. పార్టీ అధినేత్రి షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జెండాను ఆవిష్కరించారు. షర్మిల మాట్లాడుతూ వైఎస్సార్ బిడ్డ పాలేరులోనే పోటీ చేస్తుంది. ఎవరికి ఎటువంటి అపోహలు అవసరం లేదని అన్నారు. కార్మికుడు లేకపోతే మెతుకు లేదు.ఇంటికి వెలుగు లేదు. దేశం పురోగతికి కార్మికులు అవసరం. వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్మికులకు సలాం చెప్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయి. కేసీఅర్ కార్మికులను పురుగుల్లా చూస్తున్నారు. కార్మికులను కేసీఆర్ ఎడమ కాలు చెప్పు కింద తొక్కి పెట్టారు. రాష్ట్రంలో కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా చేశారు. ఆర్టీసీ కార్మికులు హక్కుల కోసం పోరాటం చేస్తే కనీసం గౌరవం కూడా ఇవ్వలేదు. ఆర్టీసీ లో సంగమే లేకుండ చేశారు. విద్యుత్ శాఖ లో కార్మికులు సమ్మె చేస్తే తొక్కి పెట్టారు. భయ భ్రాంతులకు గురి చేసి సమ్మెను విచ్ఛిన్నం చేశారు. కార్మిక సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. కేసీఅర్ కి బానిసలా బ్రతకాలా..? కనీసం వేతనాలు కూడా తెలంగాణ లో అమలు కావడం లేదని అన్నారు. కార్మిక చట్టాల ప్రకారం 26 వేలు కనీస జీతం ఉండాలి. తెలంగాణ లో 10 వేలు కూడా జీతం లేదు. రాష్ట్రంలో కోటి మంది కార్మికులు ఉన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి పథకాలు లేదు. కార్మిక సక్షేమం కోసం ఎటువంటి బోర్డ్ లు కూడా లేవు. సంక్షేమానికి ఎటువంటి నిధులు కూడా లేవు. ఎనమిది గంటల పని విధానం కూడా అమలు కావడం లేదు. రాష్ట్రంలో లక్ష మంది కాంట్రాక్ట్ బేసిక్ మీద పని చేస్తున్నారు. ఇందులో 5 వేల మందిని రెగ్యులర్ చేస్తే ఎలా..? మిగతా కాంట్రాక్ట్ కార్మికులు ఏమవ్వాలి. ఇక కేంద్రం అమలు చేస్తున్న నిర్ణయాలు కూడా సరైనవి కావు. ఉపాధి హామీ పథకం కింద గొడ్డు చాకిరీ చేయించి 40 రూపాయలు ఇస్తారా అని నిలదీసారు.

## ఆస్కార్ అవార్డ్ అందుకున్న తొలి భారతీయ,సినీ దర్శకుడు

**భారతరత్న సత్యజిత్ రే**

**-నేడు ఆయన జయంతి**

సత్యజిత్ రాయ్ భారతదేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. ఆతను ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించాడు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో మే 2,1921 న జన్మించిన సత్యజిత్ రాయ్ కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలోనూ, రవీంద్రనాథ్ టాగోర్ స్థాపించిన శాంతినికేతన్ లోని విశ్వభారతి విద్యాలయములోనూ చదివాడు. వ్యాపార కళాకారునిగా కెరీర్ ప్రారంబించిన రాయ్, లండన్ లో ఫ్రెంచి నిర్మాత జాన్ రెన్వాను కలిసాక, ఇటాలియన్ "నియోరియలిస్టు" సినిమా బైసికిల్ థీవ్స్ తరువాత సినిమాలు తీయడంపై ఆసక్తి పెంచుకున్నాడు.రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్పై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలనచిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది. ఆయనకి దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉంది. తన సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే (కథాగమనము), కేస్టింగ్ (నట సారథ్యము), సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము - వంటివి కూడా ఆయనే చూసుకునేవాడు. సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక "సందేశ్"ను చాలా ఏళ్ళు నిర్వహించాడు. అనేక అవార్డులు పుచ్చుకున్న రాయ్ 1992 లో ఆస్కార్ కూడా అందుకున్నాడు.1992లో, అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (ఆస్కార్) సత్యజిత్ రాయ్కి అకాడమీ గౌరవ పురస్కారం (ఆస్కార్ అవార్డు) అందించారు. గౌరవ ఆస్కార్ పురస్కాన్ని అందుకున్న తొలి భారతీయునిగానూ, ఆపైన భారతరత్న పురస్కారం పొందిన తొలి చలనచిత్ర రంగప్రముఖునిగానూ నిలిచారు. తాను మరణించేందుకు 23 రోజుల ముందు ఆ పురస్కారాన్ని స్వీకరించి, తన చలనచిత్ర జీవితంలో ఇది అత్యంత గొప్ప విజయంగా ప్రకటించారు.ఏప్రిల్ 23 1992కొలకత్తా లో మరణించాడు.

## ఏపీలో సింగిల్ సబ్జెక్టులో డిగ్రీ

గుంటూరు, మే 1, ఏపీలోని డిగ్రీ కాలేజీల్లో రానున్న విద్యాసంవత్సరం (2023-24) నుంచి సింగిల్ సబ్జెక్టు డిగ్రీ కోర్సులను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు దరఖాస్తు చేసుకునేందుకు ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ఉన్న మూడు ప్రధాన సబ్జెక్టుల కోర్సుల నుంచి సింగిల్ సబ్జెక్టుకు మారేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఇందుకోసం ప్రాసెస్ ఫీజు కింద ఒక్కో కళాశాల రూ.5 వేలు చెల్లించాలని, పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపింది. ప్రస్తుతం బీఎస్సీ ఆనర్స్ (ఎంపీసీ)లో 50 సీట్లుంటే వాటిని గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో ఏదో ఒక దాంట్లో 50 సీట్లను కళాశాల పెట్టుకోవచ్చు. లేదంటే ఒక్కో సబ్జెక్టులో 25 సీట్ల చొప్పున సర్దుబాటు చేసుకోవచ్చు. ప్రస్తుతానికి మొదటి సంవత్సరం సిలబస్‌ను ఖరారు చేశారు. ప్రధానంగా ఒక సబ్జెక్టు తీసుకుంటే మైనర్‌గా మరో సబ్జెక్టు చదవాల్సి ఉంటుంది. వీటితోపాటు నైపుణ్యాభివృద్ధి కోర్సు ఉంటుంది. మేజర్, మైనర్ సబ్జెక్టుల్లో ఏదో ఒకదాంట్లో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.బదిలీలపై సర్కారీ టర్న్...ఏపీలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలపై గతేడాది జారీ చేసిన జీవో 187ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రాష్ట్ర హైకోర్టుకు తెలిపిన విధంగానే ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జీవో 187లోని మార్గదర్శకాలు లోపభూయిష్టంగా ఉన్నాయంటూ పలువురు ఉపాధ్యాయులు హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు. గతేడాది డిసెంబరు 26న విచారణ జరిపిన హైకోర్టు.. బదిలీ మార్గదర్శకాలు సక్రమంగా లేవని ప్రాథమికంగా అభిప్రాయపడింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం జీవోను ఉపసంహరించుకుంది. 2023-24 విద్యా సంవత్సరానికి పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభంకానున్నందున మళ్లీ బదిలీ మార్గదర్శకాలు రూపొందిస్తామని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. ఈ మేరకు త్వరలోనే కొత్త మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేస్తామని విద్యాశాఖ పేర్కొంది.ఉపాధ్యాయుల బదిలీ మార్గదర్శకాలకు సంబంధించి గత ఏడాది డిసెంబర్ 10న ఏపీ ప్రభుత్వం జీవో 187ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ జీవోను ఇప్పుడు ఉపసంహరించుకుంది ప్రభుత్వం.

ఈ మేరకు ప్రభుత్వ న్యాయవాది వీకే నాయుడు హైకోర్టుకు జీవో ఉపసంహరణకు సంబంధించి మెమోను నివేదించారు. ఈ జీవో ఉపసంహరణకు సంబంధించి మెమోను కోర్టు దృష్టికి తీసుకొచ్చిన ప్రభుత్వ న్యాయవాది ఈ మేరకు వివరాలను కోర్టుకు సమర్పించారు. 2022-23 విద్యా సంవత్సరానికి ఏప్రిల్ 30 చివరి పనిదినమని, 2023-24 విద్యా సంవత్సరానికి గాను జూన్ 12వ తేదీన పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని కోర్టుకు సమర్పించిన మెమోలో విద్యాశాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 187, తదనంతరం జారీ చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు విద్యాశాఖ స్పష్టం చేసింది. అయితే ఉపాధ్యాయుల బదిలీ మార్గదర్శకాలు మళ్లీ రూపొందిస్తామని విద్యాశాఖ కోర్టుకు నివేదించిన మెమోలోపేర్కొంది

## మహిళను బెదిరించి దోపిడి

కాకినాడ కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం బ్రిడ్జి వద్ద వెదురుపల్లి శ్రీను వాసరావు అనే వ్యక్తి ఇంటిలో దోపిడీ జరిగింది. ఇంటిలో ఒంటరిగా టి.వి చూస్తున్న శ్రీనివాసరావు భార్యను బెదిరించిన దుండగులు సుమారు 15కాసుల బంగారం, వెండి దోచుకువెళ్లారు. శ్రీనివాసరావు భార్య బయట ఆరబెట్టుకున్న లంగాలను గుర్తు తెలియకుండా దుండగులు ముఖంపై కప్పుకున్నారు. చంపుతామని బెదిరించి లాకర్ తాళాలు తెరిచి బంగారం, వెండి నగలను దోచుకున్నారు. బాధితులు ఆలస్యంగా ఇంద్రపాలెం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న క్రైమ్ డిఎస్పీ రాంబాబు అంతా పరిశీలించారు. పోలీసులు డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దింపారు.

## కమ్యూనిస్టు గాంధీ పుచ్చలపల్లి

కాకినాడ స్వాతంత్ర సమరయోధుడు ,దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అయిన పుచ్చలపల్లి సుందరయ్య' కమ్యూనిస్టు గాంధీ'గా పేరొనీదారని గ్రంథాలయ విశ్రాంతి ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాడంబరతకు, విలువలకు అధిక ప్రాధాన్యతనిచ్చిన సుందరయ్య ప్రజా సమస్యలపై ఎంతటి వారినైనా సూటిగా నిలదీసేవారని అన్నారు .ఆయన ఆదర్శవంతమైన నేత అని ఆధునిక భారత చరిత్రలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ప్రజా ఉద్యమాల పోరాటాలతో పాటు చట్టసభల్లోను సుందరయ్య ప్రజల వాణిని వినిపించడంలో గొప్ప పాత్ర నిర్వహించారని అన్నారు. పార్లమెంట్ సమావేశాలకు కూడా సైకిల్ పై వెళ్లిన ప్రజా సేవకుడు సుందరయ్య అని అన్నారు. తన వాటాకు వచ్చిన యావదాస్తిని పార్టీకి, ఉద్యమానికి ధారపోసి నిరాడంబరంగా జీవించిన సుందరయ్య 1913 మే 1న జన్మించారని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్. శ్రీ నగేష్ ,రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని పొట్టనపెట్టుకున్న కారు.. డోర్ లాక్ అవ్వడంతో..

కాకినాడ కాజులూరు మండలం కోలంకలో విషాదం చోటుచేసుకుంది. పార్క్ చేసి ఉంచిన కారులో ఆడుకునేందుకు వెళ్లిన పాప...తిరిగిరాని లోకాలకు వెళ్లింది. కారు డోర్లు లాక్ అవడం.. ఎవరూ గమనించకపోవడంతో ఈ ఘోరం జరిగింది. ఇంటి సమీపంలో ఆడుకుంటున్న ఎనిమిదేళ్ల బాలిక అఖిలాండేశ్వరి.. దగ్గరల్లో పార్క్ చేసిన కారులోకి వెళ్లి డోర్ వేసుకుంది. మళ్లీ డోర్ లాక్ తీయరాకపోవడంతో ఊపిరి ఆడక ఇబ్బంది పడింది.ఈ క్రమంలో కారులో గాలి అందకపోవడంతో చిన్నారి స్పృహ కోల్పోయింది. మధ్యాహ్నం కారులోకి వెళ్లిన పాప సాయంత్రం వరకు అందులోనే ఉండిపోయింది. కూతురు ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కలా మొత్తం గాలించారు. చివరికి ఇంటి పక్కన కారులో కొన ఊపిరితో బాలికను గుర్తించిన స్థానికులు హుటాహుటిన యానాం ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే చిన్నారి మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఇదిలా ఉండగా ఏడాది క్రితమే బాలిక తండ్రి మరణించగా.. బాలికతో పాటు, పదేళ్ల కొడుకును పాచి పనులు చేసుకుంటూ తల్లి ఆదిలక్ష్మి పోషించుకుంటోంది. తాజాగా కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

## రాష్ట్రంలో వైకాపాకు తిరుగులేదు

**ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైకాపాదే విజయం**

**జగన్ పై ప్రజలకు పూర్తి నమ్మకం**

**ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ**

బద్వేలు రాష్ట్రంలో వైకాపాకు తిరుగు లేదని ఎమ్మెల్సీ టీజీ గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు బద్వేలు వైకాపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు ఈ మేరకు స్పష్టం చేశారు బద్వేల్ నియోజకవర్గం లో 80 శాతం మంది ప్రజలు వైకాపా వైపు ఉన్నారని వారు పేర్కొన్నారు గడప గడపకు వెళ్ళినప్పుడుసీఎం జగన్ వెంటే మేమంతా ఉంటామంటూ మద్దతు ప్రకటించిన ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏప్రిల్ నెలలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ స్పందన లభించిందని, అందులో భాగంగా 1 45 లక్షల కుటుంబాలకు సర్వే నిర్వహించగా ఒక కోటి 10 లక్షల మంది ప్రజలు స్పందించారని ఇందుకు ప్రభుత్వ పరిపాలనే నిదర్శనమని ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా పేర్కొన్నారు .బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్ లోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలను మేరకు నియోజకవర్గంలోని వైసిపి నాయకులు గ్రామ సచివాలయాల కన్వీనర్లు ,గ్రామ సర్పంచులు ,మండల అధ్యక్షులు జడ్పీటీసీ సభ్యులు వార్డు కౌన్సిలర్లు గృహ సారథులు రోజులు అలాగే ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలపడం జరిగింది. భవిష్యత్తులో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు మెరుగైన సహకారం అందించే ప్రయత్నంలో ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రజలు ఇచ్చిన మిస్డ్ కాల్సే ఇందుకు నిదర్శనం అన్నారు .కావున జరగబోవు రోజుల్లో పార్టీ కొరకు పార్టీ అభివృద్ధి కొరకు మరింత కష్టపడి పనిచేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జగనన్న రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రధాన కారణమని, కావున జరగబోవు రోజుల్లో మరింత కష్టించి పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిందిగా ఈ సందర్భంగా గోవింద్ రెడ్డి, డాక్టర్ సుధా అభ్యర్థించడం జరిగింది

## ఎలక్ట్రిక్ బస్సులతో పర్యావరణ పరిరక్షణ...

**కడప - తిరుపతికి నాన్ స్టాప్ ఎలక్ట్రిక్ బస్సులు**

**మొదటి విడతలో నేడు 12 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం**

**బస్సులు ప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి**

బద్వేలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎలక్ట్రిక్ బస్సులు సోమవారం ప్రారంభించారు. కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణలో 12 విద్యుత్తు ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ ఛైర్మన్ ఏ. మల్లిఖార్జునరెడ్డి ప్రారంభించారు. కడప, తిరుపతి నుంచి ఉదయం 4.30 గంటలకు తొలి బస్సు, రాత్రి 7.30 గంటలకు చివరి బస్సు నడపనున్నారు కాలుష్యం తగ్గించేందుకు తన వంతు బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే ఈరోజు ఈ ఎలక్ట్రానిక్ బస్ లను ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజలకు సరైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టాము అన్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోలలో త్వరలో ఎలక్ట్రానిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్టిసి ఉన్నతాధికారులు కార్మికులు పాల్గొన్నారు

## కార్మికులు చిందించిన రక్తతర్పణ మే మేడే

బద్వేలు ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా బి కోడూరు మండలంలో ఏఐటీయూసీ స్థానిక ఆసుపత్రి ఆవరణంలో కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏ ఐ టి యూ సి నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ.. 1886లో చికాగో నగరంలో 8 గంటల పని దినాల కొరకు వేలాదిమంది కార్మికుల రక్తంతో ఏర్పడినదే మే డే, అని ఆయన పేర్కొన్నాడు. ఆనాడు 18 గంటల పనిలో కార్మికుల కుటుంబాలతో గడుపుటకు కూడా సమయం లేక ఉండే ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులతో సంబంధాలు కరువయ్యాయి అలాంటి స్థితి నుండి ఈరోజు కార్మిక కర్షక ఉద్యోగ

ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారంటే ఆనాడు కార్మికులు చిందించిన రక్తతర్పణమే, భారతదేశంలో 1923లో తమిళనాడులో మొట్టమొదటి కార్మిక దినోత్సవం జరిగింది. తర్వాత అంబేద్కర్ రాజ్యాంగం ఫలమే ఈరోజు భారతదేశంలో ఎనిమిది గంటల పని దినం అని ఆయన అన్నాడు. కనుక ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు పెద్ద పండగ ఈ ప్రపంచ కార్మికుల దినోత్సవం. అయితే ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను ఉల్లంఘిస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, కార్మికుల పొట్ట కొట్టారు. కనుక దేశంలోని కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయులు వెన్నెముకైన ఉత్పత్తిదారులను ఆదుకోకుండా వారి హక్కులను కాలు రాస్తుండడం సహించరానిది. కనుక అందరూ ఏకమై బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎర్ర పల్లె ప్రసాద్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కామ గాండ్ల ఓబయ్య, దళిత వేదిక, నిఎజీ నాయకులు నాగిపోగు నారాయణ, ఎం సి కే డి పి ఎస్ వైస్ ప్రెసిడెంట్ రామ లక్ష్మయ్య, కార్మిక నాయకులు రామోజీ అనిల్ సంతోష్ వంశి చిన్న ఓబయ్య సుబ్బయ్య, యాగప్ప, సగబాల ఓబయ్య మధు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ అధ్వర్యం లో మేడే వేడుకలు

**కార్మికులుఎదుర్కొంటున్న సమస్యలను**

**పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

నందవరం మండల పరిధిలో సీపీఐ అధ్వర్యం లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ.అందరికి 137వ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.పని గంటల కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో 20సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పోరాటాల నిర్వహించి, కొన్ని వేల మంది బాలి ధనలతో సాధించిన 8గంటల పని విధానం రావడం జరిగింది. దాని స్ఫూర్తితో ప్రపంచంలోని వివిధ కార్మిక లోకం పోరాటాలు నిర్వహించి నేడు ప్రపంచంలోని అన్ని దేశాలలో 8 గంటల పని విధానం ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో అమలు జరుగుతుండటం వారి త్యాగ ఫలితం.భారత దేశంలో 70 సంవత్సరాల కాలంలో చాలా ప్రభుత్వాలు చాలా మంది ప్రధానులు అనేక పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న బారి ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని అదాని కి అంబానికి అప్పచోప్తు ప్రైవేటీకరణ చేస్తున్నారు. అదే విదంగా75 సంవత్సరాల కాలంలో సుదీర్ఘ పోరటలతో 44 కార్మిక చట్టాలను సాదించుకోవడం జరిగింది. నేడు మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాల తూట్లు పొడుస్తూ 4కార్మిక కోడ్లు గా మార్చి కార్మిక హక్కులను కలరాస్తుంది..అధికారంలో రాక ముందు మోడీ సంవత్సరం కి 2కోట్ల ఉద్యోగుల ఇస్తాం అన్న మోడీ, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానాని హామీని గాలికి వదిలేసి నిరుద్యోగులను మోసం చేస్తున్నారు..మరో వైపు రైతులను వ్యవసాయ రంగన్నీ అభివృద్ధి చేస్తాను అన్ని వాగ్దానం గాలికి వదిలేశారు..ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల గద్దె దింపి వరుకు పోరాటం ఆగదు అని హెచ్చరించారు..

## మున్సిపాల్ స్పందన లో మూడు అర్జీలు



నంద్యాల మా ప్రతినిధి మే 1 విభారె న్యూస్ :-:-వివిధ సమస్యల పరిష్కారం కోసం స్పందన ద్వారా ప్రజల నుంచి అందే వినతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సకాలంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ అన్నారు . . పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో పట్టణంలో ఉన్న ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఆయన వినతులను స్వీకరించారు. వివిధ అంశాలపై మూడు అర్జీలు అందాయని అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ తెలిపారు . ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి . మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి



నంద్యాల మా ప్రతినిధి మే 1 విభారె న్యూస్ :-ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్ధి పొందిన ఇద్దరు లబ్ధిదారులకు 5,25,000 /- చెక్కులను నంద్యాల పార్లమెంట్ సభ్యులు శ్రీ పోచా బ్రహ్మానందరెడ్డి సోమవారం నాడు నూనెపల్లె ఎంపీ కార్యాలయంలో పంపిణీ చేశారు .ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి ,నంద్యాల ఎంపీ శ్రీ పోచా బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మైనింగ్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్

నంద్యాల మా ప్రతినిధి మే 1 విభారె న్యూస్ :-సోమవారం నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లో భూగర్భ గనుల శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ప్రారంభించారు. నేటి నుండి జిల్లా మైనింగ్ కార్యాలయం గనుల లీజుదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. బనగానపల్లె, బేతెంచెర్ల, ప్యాపిలి, డోన్ మండలాలు మినహా మిగిలిన అన్ని మండలాల గనుల లీజుదారులందరూ జిల్లా మైనింగ్ కార్యాలయం నుండే అనుమతులు పొందాలిసి వుందన్నారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో నంద్యాల జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు భూగర్భ గనుల శాఖ డిడి రాజశేఖర్, నంద్యాల జిల్లా మైనింగ్ అధికారి రామచంద్ర, విజిలెన్స్ రాయల్టీ ఇన్స్పెక్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# మందు బాబులకు తమ్మురాజు పల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ అడ్డాగా మారింది

### ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు



నంద్యాల మా ప్రతినిధి మే 1 విభారె న్యూస్ :- పాణ్యం మండలం తిమ్మరాజు పల్లె గ్రామంలో జిల్లాపరిషత్ హై స్కూల్ యందు 70 మంది విద్యార్థులు చదువుతున్నారు . ఏడుగురు టీచర్స్ బోధిస్తారు. ఊరి చివరి భాగం లో స్కూల్ ఉండటం వలన అక్కడ మందుబాబులు అడగ్గా మారిందని ఎన్నో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఎస్ ఎఫ్ ఐ . జిల్లానాయకుడు బత్తిని ప్రతాప్ ఆరోపించారు. సోమవారంనాడు స్పందన కార్యక్రమం లో తాసిల్దార్ మల్లికార్జునరెడ్డి కి మండల విద్య అధికారి కోటయ్య కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు స్కూల్ కు రావడానికి భయపడుతున్నారని స్కూల్ కు వంటగది లేక ఆరు బయటనే వండు తున్నారని . ఎండ కు వానకు వంటగది లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కు ఆటల మైదానము సరిగ్గా లేక క్రీడలు నేర్చుకోలేక పోతున్నామని విద్యార్థులు విన్నవించారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందింది స్కూల్ యందు మందు బాబుల ఆటలు కట్టించాలని కోరారు . ఈ కార్యక్రమం లో కార్తిక్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన అర్జీదారులకు ఉచిత భోజనం



నంద్యాల మా ప్రతినిధి మే 1 విభారె న్యూస్ :-ప్రతి సోమవారము జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత భోజన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ప్రారంభించారు. నిరుపేదలకు, అర్జీదారులకు స్వయంగా తన చేతుల మీదుగా భోజనం వడ్డించారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జడ్పీ సీఈవో సుబ్బారెడ్డి,

### శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఆర్ మారుతి కుమార్, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ బాష, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, డీఎఫ్ఓ రాజు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు దాదాపు 150 మంది అర్జిదారులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారము రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అర్జిదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడము చాలా మంచి కార్యక్రమమని అభినందించారు. రెడ్ క్రాస్ సంస్థకు అన్ని విధాల సహకరిస్తామని తెలియజేశారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి వారము కొనసాగిస్తామని, ఈ వారం సంజామల మండల సర్వేయర్ శివ నాగరాజు, కంటినెంటల్ హాస్పిటల్ పిఆర్ఓ రాజు, మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా తదితరులు సహకరించారన్నారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రజలకు వేసవి నుండి ఉపశమనం కలగడానికి మజ్జిగ పంపిణీ కేంద్రాలు అలాగే వడగాలులపై అవగాహన కార్యక్రమాలు కూడా చేపడతామన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు సహకరించదలచిన దాతలు ఈ నంబరుకు 96189 00909 సంప్రదించాలని తెలిపారు.

# మేడే సందర్భంగా 25 సెంటర్ల లో పతావిష్కరణ -ఏఐటీయూసీ



నంద్యాల మా ప్రతినిధి మే 1 విభారె న్యూస్ :మేడే సందర్భంగా నంద్యాలలో 25 సెంటర్లలో ఏఐటియుసి పతావిష్కరణ లు నిర్వహించింది. టిక్కె మార్కెట్ యార్డ్ నుండి కార్మికులతో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ముగించడం జరిగిందని ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి. శ్రీనివాసులు తెలిపారు. ఏఐటీయూసీ పతావిష్కరణ ఆటోనగర్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పతావిష్కరణ. . మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిషా. చిన్న ఆసుపత్రి దగ్గర మున్సిపల్ కమిషనర్ .ప్రభుత్వ ఆస్పటల్ దగ్గర కార్మిక సహాయ కమిషనర్. బొమ్మల సత్రం దగ్గర సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. భవన నిర్మాణ కార్మిక సంఘం దగ్గర ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్. సంజీవ నగర్ గేటు దగ్గర సిపిఐ పట్టణ సహయ కార్యదర్శి జి సోమన్న. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర డి శ్రీనివాసులు. నూనెపల్లె దగ్గర భూమని శ్రీనివాసులు పతా విష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గోస్పాడు మండల సహాయ కార్యదర్శులు గోకారి జిలాని భాష మహానంది సిపిఐ నాయకులు వెంకటేశ్వర్లు రాము, నంద్యాల ఏఐటీయూసీ సిపిఐ నాయకులు హుస్సేన్ భాష సుందరం మా భాష అనంతయ్య దస్తగిరి కిట్టు సిద్దయ్య షేక్షావలి సుబ్బరాయుడు కోటేష్ హుస్సేన్ భాష మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుని రైలు దహనం కేసు కొట్టివేత

విజయవాడ, మే 1, తుని రైలు దహనం కేసులను రైల్వే కోర్టు కొట్టి వేసింది. మొత్తం 41 మంది నిందితుల విషయంలో సరైన సాక్ష్యాలను చూపించడంలో రైల్వే పోలీసులు విఫలమయ్యారు. సరిగ్గా విచారణ చేయని ముగ్గురు రైల్వే పోలీసులపై చర్యలు తీసుకోవాలని జడ్జి ఆదేశించారు. ఈ ఘటన విషయంలో ముగ్గురు రైల్వే ఉన్నతాధికారులు సరిగా విచారణ చేయలేదని రైల్వే న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. సున్నితమైన అంశాన్ని ఐదేళ్ళపాటు ఎందుకు సాగదీశారని కోర్టు ప్రశ్నించారు. ఐదేళ్లలో ఒక్క సాక్షిని మాత్రమే మీరు ప్రవేశపెట్టారని.. ఈ కేసులో పోలీస్ ఉన్నతాధికారులపై ఎందుకు చర్యలు తీసుకో కూడదో వివరణ ఇవ్వాలని వ్యాఖ్యానించింది. ఆధారాలు లేని కారణంగా కేసులో నిందితులుగా ఉన్న 41 మందిపై పెట్టిన కేసు అక్రమ కేసుగా పరిగణిస్తున్నామని కోర్టు స్పష్టం చేసి కేసులను కొట్టి వేసింది. ఈ కేసులో ముద్రగడ పద్మనాభం, దాడిశెట్టి రాజా సహా పలువురు కీలక నేతలు నిందితులుగా ఉన్నారు. వీరంతా కోర్టు తీర్పుతో ఊపిరి పీల్చుకున్నారు. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పిలుపు మేరకు కాపులను బీసీల్లో చేర్చాలన్న నినాదంతో 2016 జనవరి 31న తునిలో నిర్వహించిన బహిరంగ సభలో వేలాది మంది కాపులు పాల్గొన్నారు. సభ అనంతరం అక్కడ అల్లర్లు చెలరేగాయి. విధ్వంస కాండ నెలకొంది. విశాఖ వైపు వెళ్తున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ పై దుండగులు దాడి చేశారు. పక్కా ప్రణాళిక ప్రకారం పెట్రోల్ తీసుకు వచ్చి తగులుబెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి అదే సమయంలో పలు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులు దహనం అయ్యాయి. తుని రైల్వే స్టేషన్‌లో నిలిచి ఉన్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ పలు బోగీలు దగ్ధమయ్యాయి. ఈ కేసులో రైల్వే పోలీసులు మొత్తం 41 మందిపై కేసులు పెట్టారు. 18 మంది పోలీసు అధికారుల సాక్షాలు, ఆనాటి రైలులో ఉన్న ప్యాసెంజర్ల సాక్ష్యాలను రైల్వే కోర్టు నమోదు చేసింది. చివరికి సాక్ష్యాలు లేవని.. పోలీసులు సరైన విచారణ చేయలేదని తేల్చి కేసును కొట్టి వేసింది. ఈ కేసులో ప్రదానంగా కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు ముద్రగడ పద్మనాభం, రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, వన్ టీవీ ఎండీ మంచాల సాయిసుధాకరనాయుడు, సినీ నటుడు జీవీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, కాపు నాయకులు కల్వకొలను తాతాజీ, వాసిరెడ్డి ఏసుదాసు, నల్లా విష్ణుమూర్తి, ఆకుల రామకృష్ణ వంటి వారు ఉన్నారు. వారందరూ కేసు నుంచి బయట పడినట్లయింది. కాపుల బహిరంగ సభ సందర్భంగా జరిగిన అల్లర్ల నేపథ్యంలో జరిగిన విధ్వంసానికి అప్పటి టీడీపీ రాష్ట్ర ప్రభుత్వంలో పోలీసులు 329 కేసులు పలు సెక్షన్ల కింద నమోదు చేశారు. ఏపీ పోలీసులు నమోదు చేసిన కేసుల్లో 2016 నుంచి 2019 వరకు జరిగిన దర్యాప్తులో 153 కేసులు వరకు వీగిపోయాయి. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక 176 కేసులుకు 161 కేసులను వెనక్కు తీసుకుంది. 14 కేసులు మాత్రం కోర్టులో విచారణ కొనసాగుతోంది. వైసీపీ ప్రభుత్వం 161 కేసులు వరకు ఎత్తివేసినా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని రైల్వే శాఖకు సంబందించిన కేసులు పలు సెక్షన్ల కింద రైల్వే పోలీసులు కేసులు నమోదు చేయగా ఈ కేసులు విచారణ చేశారు.

# తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా కిలో జొన్నలు



నంద్యాల మా ప్రతినిధి మే 1 విభారె న్యూస్ :-జిల్లాలోని తెల్ల రేషన్ కార్డుదారులందరికీ కేజీ జొన్నలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని 29వ వార్డు సాధిక్ నగర్ లో బియ్యం కార్డుదారులకు ఉచితంగా కిలో జొన్నలు పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండియూ వాహనాల ద్వారా జిల్లాలోని 5,33,000 తెల్ల రేషన్ కార్డుదారులందరికీ కిలో జొన్నలు చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా నంద్యాల జిల్లాలో ప్రతి ఒక్క రేషన్ కార్డు దారుడికి కేజీ బియ్యం బదులు కేజీ జొన్నలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి. మాట్లాడుతూ 2023వ సంవత్సరాన్ని ప్రభుత్వం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో పౌర సరఫరాల సంస్థ నుంచి జిల్లాలో 2022-23 సంవత్సరంలో 2859.150 మెట్రిక్ టన్నుల జొన్నలను నంద్యాల జిల్లాలోని రైతుల నుంచి నేరుగా సేకరించామన్నారు. ఇందుకు రూ.8.55 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేసామన్నారు. బలవర్ధక ఆహార పదార్థమైన జొన్నలను ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. భవిష్యత్తులో చిరుధాన్యాల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, యంపీ, మున్సిపల్ ఛైర్పర్సన్ తదితరులు తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా జొన్నలు పంపిణీ చేశారు.

## తెలంగాణ మంత్రికి.. ఆంధ్ర మంత్రి కౌంటర్

విజయవాడ, మే 1,తెలంగాణ మంత్రి మల్లారెడ్డి కామెంట్లకు కౌంటర్ ఇచ్చారు ఆంధ్రప్రదేశ్ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ.. ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన.. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఏపీ వచ్చి చూడాలని సూచించారు.. పోలవరం ప్రాజెక్టు గురించి, విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి తెలంగాణ మంత్రులు మాట్లాడకపోవడం బెటర్ అని హితవుపలికిన ఆయన.. ఏపీలో సామాజిక న్యాయం అమలు అవుతుందన్నారు.. పోలవరం ప్రాజెక్టును అడ్డుకున్నది వారి నాయకత్వమే అని గుర్తించాలన్నారు.. మరోవైపు.. అశ్వనీదత్ ఎవరి మెప్పు కోసమో మాట్లాడుతున్నట్లు ఉంది.. అంటూ నిర్మాత అశ్వనీదత్ కామెంట్లపై కౌంటర్ ఎటాక్ చేశారు.. సినిమా పరిశ్రమలోని పెద్దలు తెలుగు సినిమాకి ఇచ్చిన కంట్రిబ్యూషన్ ఏంటి? అంటూ సవాల్ చేశారు మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ..కాగా, ఏపీ రాజకీయాలపై తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేసిన విషం విదితమే.. కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ఏపీ రాజకీయాలపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కుల రాజకీయాలు నడుస్తున్నాయని మల్లారెడ్డి ఆరోపించారు. సీఎం కేసీఆర్ శక్తి ఏంటో అందరికీ తెలుసని అన్నారు. పోలవరం కట్టేది కేసీఆర్ అని చెప్పిన మల్లారెడ్డి.. విశాఖ ఉక్కును కూడా కాపాడతాం అన్నారు. పొరుగు రాష్ట్రాల్లో కేసీఆర్ సీఎం కావాలని మల్లారెడ్డి అన్నారు. కార్మికుల వేతనాలు ఇస్తామని చెప్పి బీజేపీ, కాంగ్రెస్ నేతలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లను తిడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ స్ఫూర్తితో కార్మికులు కాళేశ్వరం, యాదాద్రి, అంబేద్కర్, సచివాలయాన్ని నిర్మించారన్నారు. హైదరాబాద్ లో కార్మికులకు మంచి రోజులు వస్తాయని మల్లారెడ్డి వెల్లడించారు. మరోవైపు.. ఏపీలో పోలవరం పూర్తి కాలేదని, ఇప్పటి వరకు ప్రత్యేక హోదా సాధించలేదని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ గెలిస్తే కాళేశ్వరం తరహాలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే.

## విశాఖలో ఘనంగా మేడే వేడుకలు

విశాఖపట్నం కార్మిక లోకానికి వెన్నుద న్నుగా నిలిచింది ముఖ్యమంత్రి జగన్ ఒక్కరేనని, పార్టీ పేరులోనే కార్మికులకు ప్రత్యేక స్థానం కల్పించిన ఘనత ఆయ నకే దక్కిందని మంత్రి గుడివాడ అమ ర్నాథ్ అన్నారు. మేడే సందర్భంగా విశాఖ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన కార్మిక దినోత్సవ వేడుకల్లో మంత్రి అమర్ తో పాటు,నగర అధ్య క్షులు పంచకర్ల రమేష్ బాబు,పార్టీ నేతలు పాల్గొన్నారు.జగన్మోహన్ రెడ్డి కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్య క్రమాలు చేపట్టారని చెప్పారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తప్పు పట్టాలని ప్రతిపక్షాలు అనేక విమర్శలు చేస్తున్నాయని అన్నారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ వ్యతిరేకంగా కార్మికులు చేస్తు న్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ మద్ద తు సంపూర్ణంగా ఉందని అమర్నాథ్ చెప్పారు.ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చడానికి ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు.మరోవైపు సిపిఐ కార్యాలయంలో జరిగిన వేడు కల్లో పార్టీ నేతలు పాల్గొని జెండాను ఆవిష్కరించారు.

## తాపీ కార్మికుల మేడే

ఏలూరు ఏలూరుజిల్లా పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలో తాపీ కార్మికులు సోమవారం శుద్ధరాళ్ల మెట్ట దగ్గర ఉన్న కార్మిక స్తూపం వద్ద మేడే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాల నాయకులు పారిశ్రామిక యాజ మాన్యాలు పై చేసిన ఉద్యమాల ద్వారా సాధించిన హక్కుల వల్లే మే 1 వ తేదీన మేడే దినోత్సవం ఆవిర్భ వించిందని కార్మికులు గుర్తు చేసుకున్నారు కార్మికుల హక్కుల సాధనకోసం జరిగిన పోరాటాల లో ఎంతో మంది కార్మిక సంఘాల నాయకులు తమ రక్తాన్ని చిందించి అమరులయ్యారని వారు చిందించి రక్తానికి గుర్తే మేడే నాడు వాడవాడలా ఎగిరే ఎర్రని అరుణ పతాకాలని కార్మిక నాయకులు రవి.రాటాలు.శివ తదితరులు అన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190